క్లుప్తంగా

ఉద్యోగులు బాధ్యతతో పనిచేయాలి


డైరీ ఆవిష్కరిస్తున్న పశువైద్య జిల్లా అధికారి

జగిత్యాల: పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు బాధ్యతతో పనిచేయాలని, రైతులకు అందుబాటులో ఉండాలని పశువైద్య జిల్లా అధికారి మనోహర్ అన్నారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీని సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎన్జీవీఏ జిల్లా అధ్యక్షుడు కందుకూరి పూర్ణచందర్, ఉపాధ్యక్షులు రవి, గణేశ్ పాల్గొన్నారు.

క్రీడా మైదానానికి స్థలం కేటాయించాలి


వినతిపత్రం ఇస్తున్న నాయకులు,క్రీడాకారులు

కథలాపూర్: మండలకేంద్రంలో క్రీడా మైదానం కోసం స్థలం కేటాయించాలని తహసీల్దార్ వినోద్‌కు స్థానిక నాయకులు, క్రీడాకారులు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. క్రికెట్‌తో పాటు ఇతర క్రీడలు నిర్వహించేలా 5 ఎకరాల స్థలం కేటాయించాలని విన్నవించారు. స్థలం త్వరగా కేటాయించాలని లేనిపక్షంలో ప్రతీ నెల 27వ తేదీన వినతిపత్రం ఇస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు న్యావనంది శేఖర్, జీవన్‌రెడ్డి, లింగారావు తదితరులు పాల్గొన్నారు.

సహకార కేంద్రం ఏర్పాటు చేయండి


వినతిపత్రం ఇస్తున్న రైతులు

ఇబ్రహీంపట్నం: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మా గ్రామంలోనే ఏర్పాటు చేయాలని కొరుతు సోమవారం మండలంలోని వర్షకొండ, కొమటికొండాపూర్, ఎర్రాపూర్, డబ్బా గ్రామాలకు చెందిన రైతులు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌కు, జిల్లా సహకార బ్యాంక్ అధికారికి వినతిపత్రాలు అందజేశారు. వర్షకొండలో సొసైటీ ఉండేదని, ఈ సంఘాన్ని ఇబ్రహీంపట్నం సొసైటీలో విలీనం చేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వర్షకొండలో పునఃప్రారంభించాలని రైతులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు దొమకొండ చిన్న రాజన్న, సల్కం నర్సయ్య, గుజ్జేరి ప్రకాశ్, మామిడల సురేష్‌రెడ్డి, తుక్కరం, మీర గంగాధర్, బంటు భూమన్న, బొల్లవేన శంకర్, నర్సయ్య పాల్గొన్నారు.

యువత సామాజిక స్పృహ అలవర్చుకోవాలి

మల్లాపూర్: క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని, యువత క్రీడలతో పాటు సామాజిక స్పృహను అలవర్చుకోవాలని పీసీసీ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావు అన్నారు. మల్లాపూర్ ప్రీమియర్ లీగ్(ఎంపీఎల్) క్రికెట్ పోటీలను సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ వాకిటి సత్యంరెడ్డి, జిల్లా అధ్యక్షుడు జలపతిరెడ్డి, ఏఎంసీ చైర్మన్లు అంతడుపుల పుష్పలత నర్సయ్య, కూన గోవర్ధన్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, కొమ్ముల చిన్నారెడ్డి, గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

మల్లాపూర్ మండలం వేంపల్లిలోని అతి పురాతన శివాలయం అభివృద్ధికి నిధులు మంజూరి చేయించాలని ఆ గ్రామ దేవస్థాన కమిటి సభ్యులు సోమవారం కల్వకుంట్ల సుజిత్ రావుకు వినతిపత్రం అందించారు.

విద్యార్థులకు అభినందన

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీకి చెందిన స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పోలీసు పరేడ్‌గ్రౌండ్ కవాతులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్, అడిషనల్ ఎస్పీ భీంరావు అభినందించారు. కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ కొలగాని మదు, జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ హరిచరణ్ రావు, జమున పాల్గొన్నారు.

పాఠశాలలో గ్రీన్‌డే వేడుకలు

రాయికల్: పట్టణంలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో గ్రీన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రీన్‌కలర్ దుస్తులు ధరించారు. ప్రిన్సిపాల్ గంగాధర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కల ఆవశ్యకతపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తీర్ణత పెంపు లక్ష్యంగా..

- ఇంటర్ విద్యార్థులకు అల్పాహారం
- కళాశాల అధ్యాపకుల చేయూత
- పెరుగుతున్న ఉత్తీర్ణత


విద్యార్థులకు అల్పాహారం పెడుతున్న సిబ్బంది

రాయికల్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉత్తీర్ణత శాతం పెంచి మెరుగైన ఫలితాలు సాధించేందుకు అధ్యాపకులందరూ కలిసి విద్యార్థులకు అల్పాహారం అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. రాయికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్‌మీడియెట్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ, ఒకేషనల్‌లో ఎంపీహెచ్‌డబ్ల్యూ, ఫిషరీష్ గ్రూపులుండగా, ఇందులో సుమారు సుమారు 300 మంది విద్యార్థులు విద్యాబోధన చేస్తున్నారు. రాయికల్ మండలంతో పాటు, వివిధ మండలాలకు చెందిన విద్యార్థులు ఉదయాన్నే కళాశాలకు వచ్చి సాయంత్రం వరకు ఉంటారు. చాలా మంది విద్యార్థులు మధ్యాహ్నానికి ఎలాంటి భోజనం లేకపోవడంతో గ్రహించిన కళాశాలలోని 18 మంది లెక్చరర్లందరూ కలిసి విద్యార్థులకు మార్చి వరకు ప్రతి రోజూ అల్పాహారాన్ని అందిస్తున్నారు. దీంతో విద్యార్థుల హాజరు శాతం పెరగడంతో పాటు, ఉత్తీర్ణతకు దోహదపడే అవకాశం ఉంది. అల్పాహారం ప్రారంభించినప్పటి నుంచి విద్యార్థుల హాజరు శాతం పెరుగుతోందని, పరీక్షల్లో మంచి ఫలితాలు సాధిస్తామని అధ్యాపకులు తెలిపారు.

ఆకలితో ఇబ్బంది పడ్డాం



ప్రతిరోజూ కళాశాలకు రావాలంటే ఉదయం రేగుంట నుంచి రాయికల్‌కు వచ్చే బస్సులో వస్తుంటాం. ఉదయమే క్లాసులు ప్రారంభం కావడంతో టిఫిన్ బాక్స్ లేకుండానే కళాశాలకు రావాల్సిన పరిస్థితి నెలకొంది.అధ్యాపకులు టిఫిన్ పెట్టడంతో అదనంగా సమయాన్ని కేటాయించి చదువుకుంటున్నాం. – లక్ష్మి, ఒకేషనల్ ఫస్ట్ ఇయర్, రేగుంట

చదువుపై దృష్టి



మా కళాశాల రాయికల్ పట్టణానికి 5 కి.మీ దూరం ఉండటంతో ప్రతిరోజు బస్సులో వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. మా అధ్యాపకులంతా కలిసి విద్యార్థులకు అల్పాహారం పెట్టి, ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థులందరం చదువుపై దృష్టి సారిస్తున్నాం.

– మనీషా, హెచ్‌సీఈ ఫస్ట్ ఇయర్, రాయికల్

హాజరుశాతం పెరిగింది



విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేందుకు, వెనుకబడిన విద్యార్థులు హాజరయ్యేందుకు ఈ అల్పాహార పథకానికి శ్రీకారం చుట్టాం. అప్పటి నుంచి విద్యార్థుల హాజరుశాతం పెరగడంతో పాటు, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం.

– రాజేశ్, ప్రిన్సిపాల్

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి



మెట్‌పల్లి,బుగ్గారంలో తహసీల్దార్లకు వినతిపత్రం అందజేస్తున్న పీఆర్టీయూ నాయకులు

మెట్‌పల్లిరూరల్: రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా తమకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూటీఎస్ సభ్యులు బాలకిషన్,గంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి: పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయూ నాయకులు సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి యాళ్ల అమర్‌నాథ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఏకీకృత పెన్షన్ స్కీంలో చేరవద్దు

బుగ్గారం: కేంద్ర ప్రభుత్వం సీపీఎస్‌కు బదులుగా ప్రవేశపెట్టిన ఏకీకృత పెన్షన్ స్కీంలో చేరవద్దని పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ అన్నాడి మోహన్‌రెడ్డి ఉపాధ్యాయులను కోరారు. సోమవారం సంఘ నాయకులు తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెగడపల్లి: కేంద్రం సీపీఎస్‌కు బదులుగా విడుదల చేసిన యూపీఎస్ గెజిట్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు తహసీల్దార్ రవీందర్‌కు వినతిపత్రం అందించారు. పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల పీఆర్టీయూ అధ్యక్షుడు ఎలుగు మునీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరి లక్ష్మీరాజం, మండల ఉపాధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: సీపీఎస్, యూపీఎస్ వద్దని, ఓపీఎస్ కావాలని సోమవారం పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో ర్యాలీగా వచ్చి తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జంగిలి అశోక్ పీఆర్‌టీయూటీఎస్ జిల్లా కార్యదర్శి శ్రీధర్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాష్ట్ర బాధ్యులు చిన్నయ్య, మండల అసోసియేట్ అధ్యక్షులు శివకళ్యాణ్, నాయకులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు వెంకన్న ఆలయం ముస్తాబు

కోరుట్ల రూరల్: మండలంలోని జోగిన్‌పెల్లి శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. ఈ నెల 29 నుంచి 31 వరకు అధ్యయనోత్సవాలు, ఫిబ్రవరి 1 నుంచి 5 వరకు బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. దీనికోసం ఆలయాన్ని ముస్తాబు చేశారు. ప్రతీ ఏటా మాఘమాసంలో ఆలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు.ఫిబ్రవరి 1న అంకురార్పణ, 2న ధ్వజారోహణం, 3 న వసంత పంచమి రోజు స్వామి వారి కల్యాణంవం, 4న డోలోత్సవం,సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, సాయంత్రం రథోత్సవం, 5న మహాపూర్ణాహుతి,నాగవల్లి, సప్త వర్ణాలు,శ్రీ పుష్పయాగం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

సోమేశ్వర కొండపై భక్తుల సందడి

మల్లాపూర్: మండల కేంద్రంలోని సోమేశ్వర కొండపై సోమవారం భక్తుల సందడి నెలకొంది. శ్రీ కనక సోమేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు మల్లాపూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాలు, మండలాల నుండి భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు బల్యాపెల్లి ప్రభాకర్‌శర్మ ప్రత్యేక పూజలు చేశారు. చిట్టాపూర్‌కి చెందిన సింగారపు నాగరాజు–లాస్య దంపతులు అందించన విరాళంతో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సంగ గంగరాజం, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

తారకేశ్వరస్వామి ఆలయంలో అభిషేకాలు.. పూజలు

కథలాపూర్: మండలంలోని చింతకుంట తారకేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రాత్రి శివ దీక్షాపరులు, భక్తులు అభిషేకాలు, పూజలు చేశారు. కథలాపూర్ నుంచి శివ దీక్షాపరులు ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని శివలింగానికి అభిషేకాలు చేశారు. అనంతరం విశోక తీర్థ స్వామి భక్తులకు సందేశామిచ్చారు.

క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ధర్మపురి: పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన మందకృష్ణ మాదిగ చిత్రపటానికి సోమవారం స్థానిక అంబేడ్కర్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. 30 ఏళ్లుగా ఎన్నో సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించి, ఆరోగ్యశ్రీ పథకం సాధించిన గొప్ప వ్యక్తి మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. ఆయన చేసిన సేవలకు గుర్తుగా పద్మశ్రీ అవార్డుకు ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు బరిగెల ప్రశాంత్, పారెపెల్లి రాజమల్లయ్య, రాయల్ల రవికుమార్, చందోలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ

మెట్‌పల్లి: నేరాల నియంత్రణకు కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ రాములు అన్నారు. పట్టణ శివారులో ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సోమవారం డీఎస్పీ ప్రారంభించి మాట్లాడారు. కాలనీలో నేరాలు జరిగితే వాటిని గుర్తించడానికి సీసీ కెమెరాలు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్సై కిరణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

కత్తితో దాడి కేసులో ముగ్గురి రిమాండ్

మల్యాల: మండలంలోని ముత్యంపేటలో బామ్మర్దులపై కత్తితో బావ దాడి చేసిన కేసులో ముగ్గరిని రిమాండ్‌కు తరలించారు. భార్యభర్తల కుటుంబ కలహాలతో బావ గుండోజు చంద్రశేఖర్ ఇంటికి వచ్చిన ఇద్దరు బామ్మర్దులపై కత్తితో దాడి కేసులో సోమవారం బావ గుండోజు చంద్రశేఖర్, ఆయన తండ్రి శ్రీనివాస్, తమ్ముడు రాజశేఖర్‌ను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై నరేశ్‌కుమార్ తెలిపారు.

నలుగురి బైండోవర్

కథలాపూర్: మండలంలోని అంబారిపేట గ్రామ శివారులో అటవీభూములను ఆక్రమించారని నలుగురిని సోమవారం తహసీల్దార్ వినోద్ ఎదుట బైండోవర్ చేసినట్లు అటవీ శాఖ కథలాపూర్ ఇన్‌చార్జి సెక్షన్ అధికారి సురేశ్ కుమార్, బీట్ ఆఫీసర్ శివరాజ్ తెలిపారు. అంబారిపేట గ్రామానికి చెందిన సేరు రాజం, బోదాస్ లింగయ్య, పల్లపు శంకర్, పల్లపు పెద్దరాజం అటవీభూములను ఆక్రమించుకున్నారని, అటవీశాఖ నిబంధనల ప్రకారం వారిపై కేసు నమోదు చేశామన్నారు. తహసీల్దార్ ఎదుట నలుగురిని బైండోవర్ చేసి వ్యక్తిగత పూచికత్తుపై విడిచిపెట్టినట్లు అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కార్యదర్శికి గాయాలు

సారంగాపూర్: మండల కేంద్రంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మల్లికార్జున్ అనే పంచాయతీ కార్యదర్శి తీవ్రంగా గాయపడ్డాడు. బీర్‌పూర్ మండలం తుంగూర్ పంచాయతీగా పనిచేస్తున్న మల్లికార్జున్ విధులు ముగించుకుని, జగిత్యాలకు వెళ్తుండగా సారంగాపూర్ గ్రంథాలయం వద్ద వేగంగా వచ్చి కారు ఢీకొనడంతో మల్లిఖార్జున్‌కు గాయాలయ్యాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బాధితుడిని జగిత్యాలకు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

మేడిపల్లి: మండలంలోని తొంబరావుపేటలో సోమవారం సీసీరోడ్డు పనులు ప్రారంభించారు. గ్రామంలో రోడ్లు సమస్య ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం రాజేందర్ రెడ్డి వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా, స్పందించిన ఎమ్మెల్యే రూ. నిధులు మంజూరుచేయించినట్లు తెలిపారు. విప్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

మల్యాల: బీడీ కార్మికుల హక్కుల సాధన కోసం వేలాదిమంది తరలిరావాలని, రెండో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని బీడీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు కొక్కుల శాంత అన్నారు. తెలంగాణ బీడీ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను సోమవారం మల్యాలలో కొక్కుల శాంత, బీడీ కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ నెల 30, 31న కోరుట్లలో నిర్వహించే రెండో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. బీడీ కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీడీ కార్మికులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

జగిత్యాల: జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు ఈనెల 29న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సత్తమ్మ తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన కేఎల్ గ్రూపు ప్యాకింగ్, స్టోయింగ్, పికింగ్, స్టాటింగ్, లోడింగ్, అన్ లోడింగ్ ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎస్సెస్సీ, ఇంటర్‌లో ఉత్తీర్ణులైన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఇబ్రహీంపట్నం: గ్రామీణ ఉపాధి హామీలో 100 శాతం సబ్సిడీపై వ్యవసాయ బావిని తవ్వుకునేందుకు, కోళ్లఫారం షెడ్ నిర్మించుకునేందుకు అర్హత కలిగిన రైతులు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో చంద్రశేఖర్ సోమవారం తెలిపారు. బావికి రూ. 3 లక్షలు, కోళ్లఫారం షెడ్ నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సన్నకారు, చిన్నకారు రైతులై ఉండాలని, ఉపాధిహామీ పథకంలో జాబ్‌కార్డు కలిగి ఉండి, దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.



కోరుట్ల రూరల్: మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ అయిలాపూర్ గ్రామ శివారులో రోడ్డు పక్కనే కోళ్ల వ్యర్థాలు ఇష్టారీతిగా పడవేస్తున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది గాని, అధికారులు గానీ పట్టించుకోవటం లేదు. దుర్గంధం వెదజల్లుతుండటంతో ఆ దారి గుండా వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వ్యర్థాలను శుభ్రం చేయించాలని, వ్యర్థాలు పారవేసే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
కృపాకర్, మండల పంచాయతీ అధికారి, కోరుట్ల, సెల్ నంబర్: 9676949987

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

కార్మికుల సేవలు అభినందనీయం

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్


కార్మికులు, సిబ్బందిని సన్మానించిన ప్రభుత్వ విప్

ధర్మపురి: మున్సిపల్ కార్మికుల సేవలు అభినందనీయమని ధర్మపురి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కార్మికులకు, సిబ్బందికి తాజా మాజీ కాంగ్రెస్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమానికి విప్ ముఖ్య అతిథిగా హాజరై మున్సిపల్ కార్మికులు, సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్లు వేముల నాగలక్ష్మి, సంగనభట్ల సంతోషి, గరిగె అరుణ, జక్కు పద్మ, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఎస్ దినేష్, వేముల రాజు, చీపిరిశెట్టి రాజేష్, సుముఖ్, అప్పం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ స్థలం చదును చేయించాలని వినతి

గొల్లపల్లి: మండలంలోని శ్రీరాములపల్లిలోని ఐకేపీ సెంటర్ వద్ద నున్న స్థలం ధాన్యం పోసేందుకు సరిపోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, సెంటర్ వద్దనున్న స్థలాన్ని చదును చేయించాలని సోమవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గ్రామ యువకులకు క్రీడా మైదానం లేక పక్క గ్రామాలకు వెళ్లి ఆడుకుంటున్నారని, సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో రైతులు, నాయకులు పాల్గొన్నారు.

ఎస్టీలకు సంక్షేమ పథకాలు అందించాలి


ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

సారంగాపూర్: మండలంలోని బీర్‌పూర్ కండ్లపల్లిలో ఎస్టీ కులాల వారికి ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాలేదని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ఎస్టీ కులాలకు అందేలా చూడాలని సోమవారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. స్పందించిన ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

జగిత్యాల: గాంధీనగర్‌లో లైబ్రరీ ఏర్పాటుకు రూ.5 లక్షల నిధులు మంజూరు చేయగా ఆ కాలనీవాసులు సోమవారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిసి అభినందనలు తెలిపారు. త్వరలోనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్‌రావు, రాజేశ్, గంగాధర్ పాల్గొన్నారు.

గొల్లపల్లి మండలం భీంరాజ్‌పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కందుకూరి నర్సవ్వ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పరామర్శించారు.

కిసాన్ మున్నూరు కాపు సంఘం కార్యవర్గం ఎన్నిక

గొల్లపల్లి: కిసాన్ మున్నూరుకాపు సంఘం కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మిల్కూరి శంకరయ్య, ఉపాధ్యక్షుడిగా బంగుడపు రవీందర్, కోశాధికారి బంగుడపు తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా కురుమల్ల లచ్చయ్య, కార్యదర్శిగా కురుమల్ల తిరుపతి, ప్రచార కార్యదర్శిగా పాదం నరేశ్, సహాయ కార్యదర్శిగా నైనాల బక్కయ్యను ఎన్నుకున్నారు.

బ్రాహ్మణ యువజన సంఘం కార్యవర్గం

మెట్‌పల్లి: పట్టణ శ్రీ గురుదత్త బ్రాహ్మణ యువజన సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దోమకొండ సత్యకృష్ణప్రసాద్, ఉపాధ్యక్షుడిగా గిరిధర్, ప్రధాన కార్యదర్శిగా మేడిపల్లి మోహనకృష్ణ, కోశాధికారిగా రవికుమార్‌శర్మను ఎన్నుకున్నారు.

ఎంఆర్పీఎస్ కమిటీల ఏర్పాటు

పెగడపల్లి: మండలంలోని సుద్దపల్లి, ఆరవెల్లి గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ కమిటీలు ఏర్పాటు చేసినట్లు మండల ప్రధాన కార్యదర్శి కొత్తూరి బాబు సోమవారం తెలిపారు. సుద్దపల్లి అధ్యక్షుడిగా నలువాల మల్లయ్య, ప్రధాన కార్యదర్శులుగా నలువాల తిరుపతి, చిర్ర పోచయ్య, ఉపాధ్యక్షుడిగా పెద్ద నర్సయ్య, అధికార ప్రతినిధిగా నలువాల అంజయ్య, ఆరవెల్లిలో అధ్యక్షుడిగా కొత్తూరి రాజు, ప్రధాన కార్యదర్శిగా ఆరెల్లి అనిల్, ఉపాధ్యక్షుడిగా ఆరెల్లి మహేశ్, అధికార ప్రతినిధిగా ఆరెల్లి హన్మండ్లు నియమించినట్లు తెలిపారు.

అక్రమ కేసులతో వేధిస్తే సహించేది లేదు

మల్లాపూర్: గౌడ కులస్తులను అక్రమ కేసులతో వేధిస్తే సహించేది లేదని సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొల్లపెల్లి రామాగౌడ్ అన్నారు. గౌడ సంఘం నాయకుడు ముద్దం శరత్‌గౌడ్‌పై అట్రాసిటీ కేసు నమోదు కావడంతో రాష్ట్ర, జిలా నాయకులతో కలిసి ఆయనకు సంఘీభావం ప్రకటించారు. ప్రజా సమస్యలపై అధికారులను నిలదీస్తే అక్రమంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసును పెట్టడం దారుణమాన్నారు. కేసు వాపస్ తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రంగు రామాగౌడ్, జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్, ఏపూరి శ్రీనివాస్‌గౌడ్, బండి లింగస్వామిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల అక్రమ పట్టాలపై ఆందోళన

జగిత్యాల/జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్‌లోని సర్వేనంబరు 437, 251లోగల ప్రభుత్వ భూముల్లో అక్రమంగా తీసుకున్న పట్టాలను రద్దు చేయాలని గ్రామ దళితులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. భూములు లేక బతుకుతున్న తమకు భూ పంపిణీ చేయాలని కోరారు. అనంతనం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిశారు.

సీఐకి సన్మానం

మల్లాపూర్: ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపికైన మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డిని సోమవారం కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని హన్మాండ్లు సన్మానించారు. యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు జవిడి రాజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.